# ఇళ్ళ స్థలాల సాధనకై ధర్నా



రాజుపాలెం మండల కార్యాలయంవద్ద ధర్నా

**రాజుపాలెం, 29-8-16 :**

రాజుపాలెం మండలం - కోటనెమలిపురి పంచాయితీ పరిధిలోని కొండమోడులో ఇళ్ళులేని నిరుపేదలకు నివాస స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రైతుకూలీసంఘం-ఆం.ప్ర. ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజుపాలెంలో ప్రదర్శన, అనంతరం మండల తహశిల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతుకూలీసంఘం (ఆం.ప్ర.) జిల్లా అధ్యక్షులు కా॥ సింహాద్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సున్నంమిల్లుల్లో, క్వారీల్లో, మరియు వ్యవసాయకూలీ పనులు చేసుకుంటూ బ్రతుకులీడుస్తున్న నిరుపేదలు సొంత ఇళ్ళు లేక నానా అవస్థలు పడుతున్నారని, వీరికి వెంటనే నివాస స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు సకల సదుపాయాలు కల్పిస్తామని హామీలిచ్చి అధికారంలోకొచ్చిన నాయకులు, తదనంతర కాలంలో పేదల భూములను గుంజివేసుకొని బడా బాబులకు కట్టబెడుతున్నారన్నారు. ఎర్రజెండా అండగా గూడులేని పేదలంతా ఐక్యమై పోరాటం చేయటం ద్వారా మాత్రమే ఇళ్ళ స్థలాలు సాధించుకోవటం సాధ్యమౌతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంకా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కా॥ ఎన్. రాంబాబు, ఎన్‌వైయస్ జిల్లా అధ్యక్షులు కా॥ కె. శ్రీను తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు.

oooooo